# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి
ఫోన్: 93910 89608




సంపుటి: 4 | సంచిక: 12 | పేజీలు: 6 | వెల: రూ.3/- | ఆదివారం 26 ఏప్రిల్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


## ప్రధాని నరేంద్రమోదీ తెలంగాణ పర్యటన ఖరారు

మే 9న తెలంగాణకు రానున్న ప్రధాని మోదీ

పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న మోదీ

పరేడ్ మైదానంలో భారీ బహిరంగ సభ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25 (ప్రభాత ఉదయం)**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వచ్చే నెలలో తెలంగాణలో పర్యటించ నున్నారు. మే 9వ తేదీన ఆయన రాష్ట్రానికి రానున్నారు. ఈ మేరకు ఆయన రాష్ట్ర పర్యటన ఖరారైంది. పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారు. హైదరాబాద్ నగరంలోని పరేడ్ మైదానంలో భారీ బహిరంగ ..మిగతా 2లో

## ఆర్ఎస్ఎస్‌పై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు

'రాష్ట్రీయ సరెండర్ సంఘ్' అంటూ కామెంట్స్

సీనియర్ ఆర్ఎస్ఎస్ నేత రామ్ మాధవ్ చేసిన వ్యాఖ్యలు

ఆ సంస్థ అసలు స్వరూపం బయటపడిందని రాహుల్ గాంధీ విమర్శలు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25 (ప్రభాత ఉదయం)**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆర్ఎస్ఎస్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆర్ఎస్ఎస్ ను 'రాష్ట్రీయ సరెండర్ సంఘ్'గా అభివర్ణించారు. అమెరికాలో ఆర్ఎస్ఎస్ సీనియర్ లీడర్ రామ్ మాధవ్ చేసిన వ్యాఖ్యలు ఆ సంస్థ అసలు స్వరూపాన్ని బయటపెట్టాయని చెప్పుకొచ్చారు. ఈ ..మిగతా 2లో




## శ్రీహరికోటకు విక్రమ్-1 రాకెట్..

### జెండా ఊపి ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 25 (ప్రభాత ఉదయం)**

హైదరాబాద్ స్కైరూట్ ఏరోస్పేస్ వేదికగా దేశపు తొలి ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్ విక్రమ్-1 ప్రయాణం మొదలు కానుంది. ఇందులో భాగంగా మ్యాక్స్-క్యూ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, పలువురు అధికారులు హాజరయ్యారు. శ్రీహరి కోటకు పంపనున్న రాకెట్ విక్రమ్-1ను సీఎం జెండా ఊపి ప్రారంభించారు. ఫ్రీ ఫ్లైట్ పరీక్షలన్నింటినీ పూర్తి చేసుకొని తదుపరి ప్రయోగం కోసం.. సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్‌కు ఇది చేరుకోనుంది.



## అజారుద్దీన్, కోదండరామ్ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలకు లైన్‌క్లియర్

ఫైల్‌పై ఆమోదముద్ర వేసిన గవర్నర్ 2లో..

గత మూడేళ్లుగా గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై వివాదం

ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాల ఫైల్‌పై గవర్నర్ సంతకం

గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై త్వరలో గెజిట్ నోటిఫికేషన్

# కవిత సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర సేన ఆవిర్భావం

## తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ

తెలంగాణ కోసం పిడికిలి బిగించి కొట్లాడినం

నా చెమటను చిందించి..పోరాటం చేశా

సామాజిక తెలంగాణ కల సాకారం కాలేదు

తెలంగాన కోసం పోరాడిన వారంతా మోసపోయారు

మునుపటి కెసిఆర్..ఇప్పుడు లేదన్నది సత్యం

పాలమూరు-రంగారెడ్డిని కూడా పూర్తి చేసుకోలేదు

అందుకే ప్రజల పక్షాన..ప్రజల కోసం టిఆర్ఎస్‌తో వచ్చా

పార్టీ పేరు, జెండా, ఎజెండాను ప్రకటించిన కవిత



**హైదరాబాద్, ఏప్రిల్ 25 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ ఆవిర్భవించింది. కల్వకుంట్ల కవిత నూతన రాజకీయ పార్టీని ప్రకటించారు. 'తెలంగాణ రాష్ట్ర సేన'గా నామకరణం చేశారు. ఈ మేరకు మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లో ఏర్పాటు చేసిన భారీ సభలో పార్టీ పేరును కవిత ప్రకటించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. రాష్ట్రంలో ఉన్నమూడు పార్టీలు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం లేదన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల అవినీతి, కాంగ్రెస్ మోసం, బిజెపిల చేతగానితనం కారణంగా తెలంగాణ రాష్ట్రస సేన ఏర్పాటు తప్పలేదన్నారు. ఈ మూడు పార్టీలకు వ్యతిరేకంగా పోరాడడమే ఎజెండగా ఐదు ప్రధాన హామీలతో పాంచజన్యం పూరించారు. ఏ కలలతో తెలంగాణ తెచ్చుకున్నామో అవి నిజం కాలేదన్నారు. తను తెలంగాణ కోసం అనేక కష్టాలు పడి.. పిడికిలి బిగించి కొట్లాడామన్నారు. జాగృతి కార్యకర్తలు తెలంగాణ సాంస్కృతిక దీపాన్ని పదిలంగా కాపాడుకున్నారని చెప్పారు. కాళరాత్రిలో కాగడా వలే తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ జాగృతి ఉద్యమకారులకు వెలుగునిచ్చింది. తెలంగాణ సమాజానికి కాంతిరేఖగా మారింది. మరోసారి బతుకమ్మను ప్రపంచానికి పరిచయం చేసుకున్నాం. ఇవాళ నా జీవితంలో మరిచిపోలేని రోజు అవుతుంది. తెలంగాణ భవిష్యత్ రాసుకోవడానికి మనందరి భాగస్వామ్యం కావాలి. కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ ఉద్యమ రథం దారి తప్పింది. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రజల ఆర్తిని అర్థం చేసుకోలేకపోయింది. సామాజిక తెలంగాణ రథ చక్రం విరిగి ముక్కలైంది. కొత్త రాష్ట్రంలో జరగాల్సిన పనులు సరిగా జరగలేదు. తెలంగాణ వస్తే బానిస సంకెళ్లు పోతాయని భావించాం. కానీ, రైతులకు బేడీలు పడ్డాయి.. ఇసుక దందా వల్ల దళితులు ..మిగతా 2లో



## తెలంగాణలోని ప్రతీ ఇంటిని లెక్కిస్తాం

### భారతి హోళికేరి

మే 10 వరకు తెలంగాణలో సెల్ఫ్ ఎన్యుమరేషన్

జనగణన రాష్ట్ర డైరెక్టర్ భారతి హోళికేరి ప్రకటన

జనగణన కోసం 1855 నంబర్‌తో హెల్ప్‌లైన్

**హైదరాబాద్, ఏప్రిల్ 25 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ భౌగోళిక పరిధిలో ఉన్న ప్రతి ఇంటినీ లెక్కిస్తామని జనగణన రాష్ట్ర డైరెక్టర్ భారతీ హోళికేరి తెలిపారు. జనాభా లెక్కల సేకరణ వివరాలను ఆమె మీడియా సమావేశంలో వివరించారు. ఆస్పత్రి, బడి, గుడి, గుడిసె, అద్దె భవనం ఇలా ఏదైనా జనగణన జరుగుతుందని తెలిపారు. రెండోదశలో వ్యక్తిగత సమాచారం సేకరిస్తాం : భవనంలో ఉన్న ప్రతి కుటుంబాన్ని పరిగణనలోకి తీసుకుంటామన్న భారతీ హోళికేరి 2027 సంవత్సరం ఫిబ్రవరిలో రెండో దశ మొదలయ్యేలోగా అంతా సిద్ధం చేస్తామని స్పష్టం చేశారు. రెండో దశలో 2027 సంవత్సరం ఫిబ్రవరి నుంచి వ్యక్తిగత సమాచారం ..మిగతా 2లో

## ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు అంగీకరించాం

### మంత్రి పొన్నం ప్రభాకర్

రెండు రోజుల సమ్మెలోనే పలుమార్లు కార్మికులతో చర్చలు జరిపామని వెల్లడి

కార్మిక సంఘాల ఎన్నికలు, 11 శాతం పీఆర్సీ ప్రకటనకు అంగీకరించినట్లు వెల్లడి

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్న మంత్రి



**హైదరాబాద్, ఏప్రిల్ 25 (ప్రభాత ఉదయం)**

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం సహా పలు డిమాండ్లకు తమ ప్రభుత్వం అంగీకరించిందని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ..మిగతా 2లో

## ఆశ ఉండొచ్చు.. అత్యాశ ఉండొద్దు

### కవితకు మహేశ్ కుమార్ గౌడ్ కౌంటర్

2లో..



## కవిత పార్టీతో ఒరిగేదేమీ లేదు

తెలంగాణలో వచ్చిదే బిజపియే

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు

**హైదరాబాద్, ఏప్రిల్ 25 (ప్రభాత ఉదయం)**

కల్వకుంట్ల కవిత నేడు తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ పేరు ప్రకటించారు. ఇక కవిత కొత్త పార్టీపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు స్పందించారు. కేఏ పాల్ కూడా పార్టీ పెట్టారని గుర్తు చేశారు. ఏ పార్టీ ప్రజల గురించి ఆలోచిస్తుంది.. అనేది ప్రజలు ఆలోచించాలని పిలుపు నిచ్చారు. 12 ఏళ్ల పాలనలో నరేంద్ర మోడీ అవినీతి రహిత పాలన అందించారని చెప్పారు. 'గతంలో టీఆర్ఎస్.. ఇప్పుడు బీఆర్ఎస్ పుట్టబోయే బిడ్డ పేరు టీఆర్ఎస్ అంటా.. ఎన్ని పార్టీలు వచ్చినా.. ఎన్ని పార్టీలు ఉన్నా బీజేపీకి ఇబ్బంది లేదు.. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి ..మిగతా 2లో



విద్యార్థికి సర్టిఫికెట్ ను బహుకరిస్తున్న అధికారులు

## పశువైద్య కళాశాలలో వెటర్నరీ డే వేడుకలు

**బుద్వేల్, ఏప్రిల్ 25 (ప్రభాత ఉదయం)**

సమాజ ఆరోగ్యాన్ని కాపాడటంలో వెటర్నరీ వైద్యులు కీలక పాత్ర పోషిస్తారని పీవీ నర్సింహ్మారావు పశువైద్య విశ్వవిద్యాలయం డీన్ డాక్టర్ ఎం ఉదయ్ కుమార్ తెలి పారు. రాజేంద్రనగర్ పశువైద్య కళాశాలలో శనివారం ప్రపంచ వెటర్నరీ దినోత్సవ వేడుకలను నర్విహిం చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డీన్ డాక్టర్ ఎం ఉదయ్ కుమార్ మాట్లాడుతూ, ఆరోగ్య పరిరక్షణ, అహార భద్రతను కల్పించడంలో వెటర్నరీ డాక్టర్ల పాత్ర ప్రముఖంగా ఉ ంటుందన్నారు. జంతువుల ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు జంతువుల నుంచి మనుష్యులకు సంబవించే వ్యాధులను అరికట్టడంలో వెటర్నరీ వైద్యుల పాత్ర చాలా కీలకమైందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వెటర్నరీ విశ్వవిద్యాలయం డీన్ స్టూడెంట్స్ అఫైర్స్ డాక్టర్ కె సతీష్ కుమార్ మాట్లాడుతూ, షన్ హెల్త్ అనేది మనుష్యుల ఆరోగ్యం, జంతువుల ఆరోగ్యం, పర్యావరణ ఆరోగ్యం కు సంబందించిన అంశాలని సూచించారు. వాటన్నింటిని కా పాడటానికి వెటర్నరీ వైద్యులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. రాజేంద్రనగర్ పశు వైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఆర్ ఎం వి ప్రసాద్ మాట్లాడుతూ, జూనోటిక్ వ్యాధులు వ్యాపించే సందర్భాలలో పశువైద్య నిపుణులు ప్రజా ఆరోగ్య రక్షణ కు కీలక పాత్ర పోషిస్తు ముందుండి పనిచేస్తారన్నారు. ఈ సం దర్బంగా పశువైద్య కళాశాల విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వెటర్నరీ కళాశాల విద్యార్థి వ్యవహారాల అధికారిణీ డాక్టర్ సుజాత సింగ్ తదితరులు పాల్గొన్నారు.



ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్న బ్రహ్మ కుమారీలు, స్థానిక నాయకులు

## ఆధ్యాత్మిక చింతన మనిషిని సన్మార్గంలో నడిపిస్తుంది: బ్రహ్మకుమారీలు

**బుద్వేల్, ఏప్రిల్ 25 (ప్రభాత ఉదయం)**

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాహనాలు అతి వేగంగా నడపవద్దని, చట్టాన్ని గౌరవించాలని ఓశాంతి బ్రహ్మకుమారి గుడి మల్కాపూర్ కమిటీ ప్రతినిధులు బ్రహ్మకుమారి లలిత, బ్రహ్మకుమారి ఈశ్వరి లు అన్నారు. బుద్వేల్ సాయిక్రిష్ణ కాలనీ లో శనివారం కాలనీ అసోసియేషన్ నాయకులు బి. శ్రీనివాస్ ఆధ్వర్యలో ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువత లో ఒత్తిడి కి మత్తు పదార్థాలు వాడటం ప్రధాన కారణమన్నారు. ప్రతి రోజు గీతాపారాయణం చేయాలన్నారు. అది జ్ఞానాన్నిస్తుందన్నారు. మంచి అలవాట్లను కలిగించి జీవించాలన్నారు. జీవితానికి మార్గదర్శిగా గీతా సందేశం ఉపయోగపడుతుం దన్నారు. ఈ సందర్భంగా వారు భగవద్గీత గురించి అందరికి అర్థమయ్యే రీతిలో వివరించారు. స్థిరమైన మనస్సు కలిగి ఉ ండాలని, దైర్యంగా పరిస్థితులను ఎదుర్కోవాలన్నారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా మంచి ఆలోచనలు పెరుగుతాయన్నారు. యువత సరైన మార్గంలో నడుచుకోవడానికి ఆధ్యాత్మిక కార్యక్రమాలు దోహదపడుతాయన్నారు. కార్యక్రమంలో ఉచ్చిరప్ప యాదవ్, వై. ప్రమీల, అనసూయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




రాజేంద్రనగర్‌లో నిరసన తెలుపుతున్న ఉద్యాన కళాశాల విద్యార్థులు

## హార్టికల్చర్ బీఎస్సీ సీట్లను ఉద్యాన విశ్వవిద్యాలయం ద్వారానే బర్తీ చేయించాలి

**బుద్వేల్, ఏప్రిల్ 25 (ప్రభాత ఉదయం)**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ 0 ద్వారా వచ్చే విద్యా సంవత్సరం నుంచి 30 బీఎస్సీ హార్టికల్చర్, 8 ఎమ్మెస్సీ సీట్లు భర్తీ చేయనున్నట్లు వార్తలు వస్తుండటంతో రాజేంద్రనగర్ లో ఉన్న హార్టికల్చర్ కళాశాల విద్యార్థులు శనివారం నిరసన కు దిగారు. 2007లో ప్రత్యేకంగా ఉద్యాన విశ్వవిద్యాలయం ఏర్పడిందని గుర్తు చేశారు. హార్టికల్చర్ సీట్లు ఏమైన భర్తీ చేయాలంటే ఉద్యాన విశ్వవిద్యాలయం నుంచి చేయాల్సి ఉంటుందన్నారు. అలా కాకుండ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో హార్టికల్చర్ సీట్లు భర్తీ చేస్తే ఉద్యాన విశ్వవిద్యాలయం ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందన్నారు. ప్రభుత్వం స్పందించి ఉ ద్యాన విశ్వవిద్యాలయంలోనే హార్టీకల్చర్ సీట్లను భర్తీ చేయాలన్నారు. ఎట్టి పరిస్థితులలో వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా హార్టికల్చర్ సీట్లను భర్తీ చేయిం చవద్దన్నారు .



జర్నలిస్టుల క్రికెట్ పోటీల లోగో ను ఆవిష్కరిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

## జర్నలిస్టు క్రికెట్ టోర్నమెంటు లోగో ఆవిష్కరణ

**బుద్వేల్, ఏప్రిల్ 25 (ప్రభాత ఉదయం)**

మే 1వ తేదీన ఉదయం 8 గంటల నుంచి శివరాంపల్లి విజయానంద్ గార్డెన్స్ లో నిర్వహించనున్న రాజేంద్రనగర్ జర్నలిస్టు క్రికెట్ టోర్నమెంటు లోగో ను శనివారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాశ్ గౌడ్ మైలార్దేవుపల్లి లోని ఆయన నివాసం లో ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విధి నిర్వాహణ లో నిత్యం బిజీగా ఉండే జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులతో కలసి ఒకే వేదికపైకి వచ్చి క్రికెట్ పోటీలలో పాల్గొనడం సంతోషకరమన్నారు. జర్నలిస్టులకు క్రికెట్ వారి కుటుంబ సభ్యులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అం దజేసుకోవడం శుభ పరిణామం అన్నారు. మే 1వ తేదీ సాయంత్రం జరిగే బహుమతుల ప్రధానోత్సవానికి రావాల్సిందింగా కోరగా ఆయన తప్పకుండ వస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ను కలసిన వారిలో రాజేం ద్రనగర్ జర్నలిస్టు క్రికెట్ టోర్నమెంటు నిర్వాహణ కమిటీ సభ్యులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.



హిందూ సమ్మేళనం పోస్టర్ విడుదల చేస్తున్న హైందవ ప్రతినిధులు

## మే 3న ఎర్రబోడలో హిందూ సమ్మేళనం

### హిందూ సమ్మేళనం ఆహ్వాన పత్రికను విడుదల చేసిన స్థానికులు

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 25 (ప్రభాత ఉదయం)**

అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని హైదర్ గూడ(ఎర్రబోడ)లో మే 3 తేదీన నిర్వహించనున్న హిందూ సమ్మేళనం పోస్టర్ ను స్థానికులు శనివారం విడుదల చేశారు. స్థానిక హైందవ సోదరులు ఎర్ర బోడ లోని బీరప్ప ఆలయంలో భారీ సంఖ్యలో తరలివచ్చి హిందూ సమ్మేళనం ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా హైందవ ప్రతినిధులు మాట్లాడుతూ... హిందూ సమ్మేళనానికి భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులు

## ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ముందుకు వచ్చిన ముఖ్యమంత్రికి పాలాభిషేకం

**బుద్వేల్, ఏప్రిల్ 25 (ప్రభాత ఉదయం)**

ఆర్టీసీ కార్మికుల డిమాండ్లను నెరవేర్చినందుకు శనివారం రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపో ఆవరణలో ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు ఆర్టీసీ ఉద్యోగ సంఘాల నాయకులు పాలాభిషేకం చేశారు. డిపో మేనేజరు బి క్రిష్ణారెడ్డి తో కలసి ఉద్యోగ సంఘాల నాయకులు ఎన్ హెచ్ అలీ, అంజయ్య, అగ్రయ్య, సుధాకర్, శేఖర్ రెడ్డి లు మాట్లాడుతూ, ఆర్టీసీ లో యూనియన్ కార్యకలా పాలకు అనుమతించి, గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించుకోవడానికి అంగీకరించడం సం తోషకరమన్నారు. ఆర్టీసీ ని ప్రభుత్వంలో విలీనం చేయడానికి అంగీకరించడానికి ఒప్పుకోవడం, 2021 వేతన సవరణ 11 శాతం పెంచడానికి, ఏరియర్స్ ను ఉద్యోగ విరమణ అనంతరం ఇవ్వడానికి ఒప్పుకోవడం శుభ పరిణామం అన్నారు. ఇలా అనేక డిమాండ్లకు ప్రభుత్వం సానుకూలంగా స్పందిం చడం సంతోషకరమన్నారు.





## ఔటర్‌పై కారులో అకస్మాత్తుగా అగ్నిప్రమాదం

### తృటిలో తప్పిన ప్రమాదం

**గండిపేట,ఏప్రిల్ 25(ప్రభాత ఉదయం)**

ఔటర్ రింగ్ రోడ్డుపై కారు లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది.నడుస్తున్న కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి.వెంటనే కారు ఆపి పక్కకు జరగగానే మంటలు పెద్దగా వ్యాపించి నడి రోడ్డుపై అందరూ చూస్తుండగానే కారు పూర్తిగా దగ్ధమైంది.తృటిలో పెను ప్రమాదం తప్పిన ఈ సంఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని అప్పాజంక్షన్ వద్ద శనివారం జరిగింది.స్థానికులు,వాహనదారులు తెలిపిన వివరాల ప్రకారం...గచ్చిబౌలి నుంచి సర్వీస్ రహదారి నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న స్విఫ్ట్ డిజైర్ కారు ప్రయాణిస్తున్న సమయంలో పోలీస్ అకాడమీ ఎదురుగా కూడలి దగ్గర ఒక్కసారిగా కారుకు భారీగా మంటలు వ్యాపించాయి.అప్రమత్తమైన కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులు వెంటనే దిగిపోవడంతో ప్రాణాపాయం తప్పింది.ఈ ఘటన సాయంత్రం సమయంలో చోటుచేసుకోవడంతో అప్పటికే రద్దీగా ఉన్న రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సమాచారం అందుకున్న ట్రాఫిక్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.అనంతరం ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



బద్రీనాథ్ దేవాలయం ను దర్శించుకున్న బుద్వేల్ నివాసి పెండ్యాల శ్రీధర్

## ఉత్తరాఖండ్ బద్రినాధ్ ఆలయాన్ని సందర్శించుకున్న బుద్వేల్ వాసి పెండ్యాల శ్రీధర్

**బుద్వేల్, ఏప్రిల్ 25 (ప్రభాత ఉదయం)**


ఉత్తరాఖండ్ లో గల సుప్రసిద్ధమైన వైష్ణవ క్షేత్రం, చార్ధామ్ లో ఒకటైన శ్రీ బద్రీనాథ్ దేవాలయాన్ని శుక్రవారం రాజేంద్రనగర్ బుద్వేల్ నివాసి పెండ్యాల శ్రీధర్ దర్శిం చుకున్నారు. సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన దార్మికవేత్త పరాశర సుదర్శన భట్టాచార్య, వారి సోదరులు పరాశర శ్రీరామ భట్టాచార్య ల పర్యవేక్షణలో పెండ్యాల శ్రీధర్ బద్రి నారాయణ స్వామి వారిని దర్శించుకున్నారు. లోక కళ్యాణార్థం పూజలు చేశారు. ఉత్తరాఖండ్ లోని శ్రీ బద్రినాథ్ దేవాలయంలో ఆరు నెలలు మాత్రమే దర్శనానికి అనుమతులు ఇస్తారని తెలిపారు. చల్లటి మ ంచుకొండల్లో ఎన్నో వ్యయ ప్రయాసాలకోర్చి బద్రీనాద్ ఆలయంలో పూజలు చేయడం జరిగిందన్నారు. బద్రినాథ్ దేవాలయాన్ని సందర్శించుకున్న వారిలో భక్తులు వీరభద్ర, వీరభద్రరావు, రమేశు పాల్గొన్నారు.

## బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా అన్నపురెడ్డి స్వర్ణలతారెడ్డి

### బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన స్వర్ణలతారెడ్డి

### స్వర్ణలతా రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి మహిళా మోర్చా జిల్లా నాయకురాళ్ళు ఇందిరా రెడ్డి, వనితారెడ్డి

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 25 (ప్రభాత ఉదయం)**



రాజేంద్రనగర్ సర్కిల్ కిస్మత్ పుర్ ప్రాంతానికి చెందిన అన్నపురెడ్డి స్వర్ణలత బీమార్జున్ రెడ్డి బిజెపి రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి రాష్ట్ర మహిళా కమిటీని ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా రూరల్ ప్రాంతానికి చెందిన అన్నపురెడ్డి స్వర్ణలత బీమా అర్జున్ రెడ్డి ప్రజా ప్రతినిధిగా, సంఘ సేవకురలిగా అనేక కార్యక్రమాలు నిర్వహించారు. బిజెపి మహిళా విభాగం లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించారు. అంచలంచలుగా ఎదుగుతూ రాష్ట్ర కమిటీలో కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శిల్పారెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రా రావు , చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి , జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ , తోపాటు నాయకులకు కార్యకర్తలకు జిల్లా కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. స్వర్ణలత రెడ్డి రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి గా నియమితులైన సందర్భంగా బిజెపి మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఇందిరా రెడ్డి, కార్యదర్శి మేకల వనితారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎస్‌హెచ్‌జీ మహిళలు ఆర్థిక పురోభివృద్ధి సాధించాలి

### సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి

**రాజేంద్రనగర్,ఏప్రిల్25(ప్రభాత ఉదయం)**



మహిళలు ఆర్థిక స్వావలంభన పొందేందుకు సెల్ఫ్ హెల్ప్ గ్రూపులను సద్వినియోగించుకోవాలని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి అన్నారు.ప్రజాపాలన-ప్రగతిప్రణాళికలలో భాగంగా పీఅండ్ టీకాలనీలో సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల బ్యాంక్ లింకేజ్ చెక్కులను గ్రూపు సభ్యులకు డీసీ చేతుల మీదుగా పంపిణీ చేశారు.అలాగే అక్కడ ఎస్ఐఆర్ ఓటర్స్ మ్యాపింగ్ కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు హాజరై తమ ఓటర్ల జాబితాను మ్యాపింగ్ చేసుకున్నారు.ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.అదేవిధంగా గ్రూపుల ఏర్పాటుపై అవగాహన కల్పిస్తూ భారీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఆర్పీలు ఇంటింటికీ వెళ్లి డోర్ టు డోర్ సర్వే నిర్వహించారు.మహిళా సంఘాల్లో లేని వారిని సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల్లో చేరాలని ప్రోత్సహించారు.వారికి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి,గ్రూపుల్లో సభ్యత్వం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.స్వయం సహాయక సంఘాల సభ్యులు,బ్యాంకు లింకేజీ,జీవనోపాధులు,శ్రీనిధి తదితర పథకాలను సద్వినియోగం చేసుకొని,స్వశక్తితో ఎదగాలన్నారు. అదేవిధంగా కుటుంబ ఆరోగ్య పోషణపై మహిళలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.హాఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో డీపీఓ స్వాతి,ఎంటమాలజీ టీమ్,శానిటేషన్ టీమ్ పాల్గొన్నారు.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

# రాష్ట్ర హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

**కాటేదాన్ డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్**

**పీసీ ఘోష్ కమిషన్ కాదు..పీసీసీ నివేదిక: బి ఆర్ ఎస్ డివిజన్ అధ్యక్షులు గుమ్మడి కుమార్**

**రాజేంద్రనగర్,ఏప్రిల్25(ప్రభాతఉదయం)**



మోసపూరితంగా తీసుకొచ్చిన పీవీ ఘోష్ కమిషన్ నివేదికను కొట్టివేయడంతో ఈ ప్రభుత్వ ద్వంద వైఖరి బయటపడిందని మాజీ కౌన్సిలర్,కాటేదన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు గుమ్మడి కుమార్,లు అన్నారు.కాటేదాన్ డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డినగర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...హైకోర్టు స్టేను స్వాగతిస్తున్నామన్నారు.ఇది పీసీ ఘోష్ కమిషన్ నివేదిక కాదు పీసీసీ నివేదిక అని గతంలో చెప్పామని,హైకోర్టు తీర్పుతో అక్షర సత్యం అని తేలిపోయిందన్నారు.నీళ్ళు నిండి పైనుండి పోయినా నిల్చున్న మేడిగడ్డ బ్యారేజ్‌ను పట్టుకొని నానా మాటలు అన్నారన్నారు.60ఏళ్లగా తెలంగాణకు నీళ్ళు ఇవ్వకుండా దోచుకున్న జల ద్రోహులకు ఈ తీర్పు చెంపపెట్టన్నారు.తరతరాల తెలంగాణ రైతుల కరువుకాటకాల తలరాత మార్చేందుకు, చెక్కుచెదరని జలసంకల్ప దీక్షతో పనులను ఉరకలెత్తించి,చరిత్ర ఎరుగని అసాధారణ కాల పరిమితిలో ఆగమేఘాల మీద ఒక ప్రాజెక్టు కడితే,అందులో అవినీతి జరిగిందని నిందలు వేశారన్నారు.భారీ జలప్రవాహ వేగంలో ఒక బ్యారేజిలోని రెండు పిల్లర్లు కుంగిపోతే,ప్రాజెక్టే కూలిపోయిందని గావుకేకలు పెట్టారు.83వేల కోట్లు ఖర్చయిన ప్రాజెక్టును పట్టుకొని లక్షకోట్ల అవినీతి జరిగిందని కాకిగోల చేశారు.కండ్లముందు కాళేశ్వరం నీళ్లు పారుతుంటే గుండెలు జారి,నిద్రలు కరువై రాజకీయంగా పుట్టగతులుండవనే భయంతో కాంగ్రెస్,బీజేపీతో పాటు తెలిసినోడు, తెలువనోడు,ఎవరి నోటికి వచ్చినా,ఎవడి బుర్రకు తోచిన అడ్డగోలు ఆరోపణలన్నీ గుప్పించారన్నారు.ప్రాజెక్టే పనికిరాదు అన్న నోళ్లే ఇప్పుడు పునరుద్ధరణ మాటలు మాట్లాడడంతో ఆ ఆరోపణలు బూటకమని తేలిపోయిందని,ఇక తాజాగా హైకోర్టు తీర్పుతో లక్షకోట్ల అవినీతి అన్న ఆరోపణలు గాల్లో కలిసిపోయాయన్నారు.ఘోష్ కమిషన్ ఎలాంటి నిబంధనలు పాటించకుండా పీసీసీ కమిషన్‌గా వ్యవహరించిందని వారు విమర్శించారు. కాళేశ్వరం కుంగిందని ముందస్తుగా నోటీసు ఇవ్వకుండా ఆరోపణలు చేయడం సరికాదని హైకోర్టు తీర్పు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నట్లు ఆయన చెప్పారు.హైకోర్టు తీర్పుతో కేసీఆర్,హరీష్ రావుతో పాటు ఐఏఎస్ అధికారులకు ఊరట దక్కడంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంప చెల్లుమన్నట్లైందని వారు ఎద్దేవా చేశారు.కాళేశ్వరంలో పిల్లర్ కుంగితే మరమ్మత్తులు చేయాలి తప్ప..మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టు కుంగి పోయిందని చెప్పడం రాజకీయ కుట్ర అని రేవంత్‌పై ఆయన మండిపడ్డారు.హైకోర్టు తీర్పుతో రాజకీయ లబ్ది కోసమే పీసీ ఘోష్ కమిషన్ పేరుతో ప్రభుత్వం నాటకం ఆడిందనే విషయం తేలిపోయిందని ఆయన పేర్కొన్నారు.ప్రజా సమస్యలను పక్కన పెట్టి రాజకీయ కక్ష సాధింపు కోసమే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం డ్రామాలు ఆడిందని,కోర్టు తీర్పుతో ఆకుట్రలు బట్టబయలయ్యాయని వారు విమర్శించారు. దీనికితోడు ఒక్క మేడిగడ్డ మాత్రమే కాదు,మూడు బ్యారేజీలు పనికిరావు అన్న నోళ్లే ఇప్పుడు తమ్మిడిహట్టి నీళ్లు సుందిళ్ల బ్యారేజ్‌లో పోస్తామంటూ చెప్పడంతో కాంగ్రెస్ నేతలు,వారి తోడు దొంగలు బీజేపీ నాయకులు చేసిన ప్రచారమంతా బూటకమని,దురుద్దేశపూర్వకమని తేలిపోయిందన్నారు.ఈ సమావేశంలో రాజేష్ యాదవ్,గంజి రాజు,మాచర్ల చిరంజీవి,ప్రవీణ్,అశోక్ కుమార్,ఏర్వ మహేష్,గురు స్వామి మరియు తదితరులు పాల్గొన్నారు.





## కాజిపల్లి కాలుష్యంపై చర్యలకై వినతి

**పటాన్ చెరు, ఏప్రిల్ 25 (ప్రభాత ఉదయం):**

గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని కాజిపల్లి గ్రామంలో కాలుష్య జలాలు వదులుతున్న పరిశ్రమలపై కఠినమైన తక్షణ చర్యలు తీసుకోవాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ కుమార్ పాఠక్ జిన్నారం ఎమ్మార్వో దేవదాస్ కు కాజిపల్లి గ్రామస్తులు వినతి పత్రం ఇచ్చారు. వినతి పత్రం అందించిన వారిలో గద్దె గణేష్ ,ఆకుల నవీన్,మన్నె సురేష్ , ఆకుల అశోక్, చిరుమని శ్యామ్, చిరుమని బాబు , జనార్ధన్, ఖదీర్, శ్రీకాంత్, మల్లేష్ ఉన్నారు.



పక్షులు తాగడానికి నీటి కుండీలను ఏర్పాటు చేస్తున్న అత్తాపూర్ లక్ష్మీ రామ్ హారన్ అపార్ట్ మెంట్ వాసులు. చిత్రంలో అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలి: అత్తాపూర్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి

**బుద్వేల్, ఏప్రిల్ 25 (ప్రభాత ఉదయం):**

పర్యావరణ పరిరక్షణకు, పారిశుధ్య నిర్వాహణ కు ప్రభుత్వ య ంత్రాంగంతో ప్రజలు సహకరించాలని అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి కోరారు. ఎం డాకాలంలో పక్షులకు, ఇతర మూగ జీవాలకు దాహార్తిని తీర్చడానికి అత్తాపూర్ లక్ష్మీ రామ్ హరన్ నివాసితులు ఏర్పాటు చేసిన బర్డ్స్ ప్రొడక్షన్ కార్యక్రమాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని ప్రాంతాలలో పరిశుభ్రతను కాపాడుకోవడానికి 99 రోజుల పట్టణ ప్రణాళిక, ప్రగతి పాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. జూన్ 12వ తేదీ వరకు జరిగే ఈ కార్యక్రమానికి అన్ని బస్తీలు, కాలనీ ల ప్రజలు సహకరించాలన్నారు.

## పాగుంట వెంకన్నను దర్శించుకున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25(ప్రభాత ఉదయం)**



జిల్లాలోని కేటిదొడ్డి మండలం వెంకటాపురంలో వెలసిన పాగుంట శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని శనివారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్పనాయక్, కేటిదొడ్డి, ధరూర్ మండలాల వ్యవసాయ అధికారులు రాజవర్దన్ రెడ్డి,శ్రీలత, సీనియర్ అసిస్టెంట్ శ్రావణి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా డీఏఓను శాలువాతో సత్కరించి, ఆలయ విశిష్టతను వివరించారు.

## పట్టపగలే అక్రమ ఇసుక రవాణ

**అక్రమ ఇసుక రవాణకు హద్దు ఏది**

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25( ప్రభాత ఉదయం)**



ఆంధ్రా నుంచి తెలంగాణకు ఇసుక అక్రమ రవాణా జోరుగా కొనసాగుతున్నది. నిబంధనలకు నీళ్లొదిలి అక్రమార్కులు యథేచ్ఛగా ఇసుక రవాణా చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూల్ జిల్లా నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా గద్వాల జిల్లాకు టిప్పర్ ల ద్వారా అక్రమ ఇసుక రవాణ చేస్తున్నారు. దీంతో కోట్ల రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతున్న అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదని విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. ప్రతి రోజు గద్వాలకు పదుల సంఖ్యలో టిప్పర్ ల ద్వారా ఇసుక తరలిస్తున్న జిల్లా మైనింగ్, పోలీస్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతి రోజు రాత్రి 9గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు అక్రమ ఇసుక రవాణ జరుగుతుంది. అక్రమ ఇసుక రవాణపై అధికారులకు సమాచారం అందించినా స్పందించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రోడ్లపై బాజాప్తా ఇసుక వాహనాలు వెళ్తున్నా పోలీస్ పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. ఇదంతా అధికారుల కనుసన్నల్లోనే జరుగుతుందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి . వారికి తెలియకుండా ఇంత పెద్ద ఎత్తున అక్రమాలు జరగదంటున్నారు. ఇప్పటికైనా అధికారులు నిద్రమత్తు వీడి ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలని స్థానికులు కోరుతున్నారు.




## దోమల నివారణతోనే మలేరియాకు అడ్డుకట్ట

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25( ప్రభాత ఉదయం)**

దోమలను సంపూర్ణంగా నివారించినప్పుడే మలేరియా వ్యాధికి అడ్డుకట్ట వేసినట్లు అవుతుందని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు.ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని శనివారం జోగులాంబ గద్వాల జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పాత డిఎంహెచ్ఓ కార్యాలయం వద్ద అదనపు కలెక్టర్ నర్సింగరావు ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. మలేరియా దినోత్సవ నినాదాలతో వైద్యాధికారులు, ఆశా కార్యకర్తలు పురవీధుల మీదుగా తిరిగి పాత డీఎంహెచ్ఓ కార్యాలయంకు చేరుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నర్సింగరావు మాట్లాడుతూ ప్రపంచ మలేరియా దినోత్సవంను ఏప్రిల్ 25న ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏట నిర్వహిస్తారని మలేరియా వ్యాధి నిర్మూలన, ప్రజలలో ఈ వ్యాధి పట్ల అవగాహన కలిపించడం ఈ దినోత్సవ ముఖ్యోద్దేశ్యంగా పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా 106 దేశాల్లో ఏటా 3.3 బిలియన్ ప్రజలు మలేరియా బారిన పడుతున్నారన్నారు. 2012లో మలేరియా వలన 6,27,000 మంది మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. మలేరియా 'అనాఫిలిస్' అనే ఆడ దోమ కుట్టడం వల్ల వ్యాపిస్తుందనీ, దోమలు పెరగరాదంటే మన పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. పాత టైర్లు, కుండలు, కూలర్లలో నీటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. దోమలు ఇంట్లోకి రాకుండా కిటికీలకు మెష్‌లు అమర్చుకోవడం, దోమ తెరలు వాడటం ఎంతో అవసరమని తెలియజేశారు. సాయంత్రం వేళల్లో బయటకు వెళ్లేటప్పుడు శరీరం పూర్తిగా కప్పబడేలా దుస్తులు ధరించాలనీ, దోమలు కుట్టకుండా ఉండేందుకు క్రీములు లేదా సహజ సిద్ధమైన వేప నూనె వంటివి రాసుకోవాలన్నారు. పిల్లలు, గర్భిణీ స్త్రీల విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తీవ్రమైన చలితో కూడిన జ్వరం, తలనొప్పి, వాంతులు, ఒళ్లు నొప్పులు మలేరియా ప్రధాన లక్షణాలని తెలిపారు. జ్వరం వచ్చినప్పుడు మందులు వాడినప్పటికీ తగ్గకపోతే సాధారణ జ్వరం అని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రారంభ దశలో గుర్తిస్తే మలేరియా వ్యాధిని త్వరగా నయం చేయవచ్చన్నారు. రక్త పరీక్షలో మలేరియా అని తేలితే వైద్యులు సూచించిన మందులను సరైన సమయంలో వాడాలనీ, జ్వరం తగ్గగానే మందులు ఆపేయకూడదన్నారు. కోర్సు పూర్తిగా వాడకపోతే శరీరంలోని పరాన్నజీవులు మళ్ళీ యాక్టివ్ అయ్యే ప్రమాదం ఉందని, ప్రజలు మలేరియాపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ సంధ్య కిరణ్మయి, మెడికల్ అధికారి ప్రియాంక, సబ్ యూనిట్ అధికారి శివన్న, ఎన్సిడి జిల్లా కోఆర్డినేటర్ శ్యాంసుందర్, సీసీ వెంకటేష్, ఏఎస్ఓ తిరుమలేష్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ మధుసూదన్ రెడ్డి, ఎంసిహెచ్ సూపర్వైజర్స్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మేడేను విజయవంతం చేయాలి:ఎఐటీయుసి జిల్లా అధ్యక్షులు బి ఆంజనేయులు

## మేడే పోస్టర్ విడుదల చేసిన ఏఐటీయూసీ నాయకులు

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25 (ప్రభాత ఉదయం)**

మేడే (అంతర్జాతీయ కార్మిక దినోత్సవం) ఈ వేడుకలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి ఆంజనేయులు కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలో141వ మేడే పోస్టర్ ను కార్మికులతో కలసి విడుదల చేశారు. ఈసందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ...1886 మే 1న అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు 8 గంటల పని దినం కోసం చేసిన చారిత్రక పోరాటానికి గుర్తుగా మేడేను ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నాం. కార్మికుల హక్కులు, సంక్షేమం, సమాన వేతనం కోసం జరిగిన ఆ పోరాటం ప్రపంచ కార్మిక ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచిందన్నారు.ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త కార్మిక కోడ్ లు కార్మికుల హక్కులను దెబ్బతీసే విధంగా ఉ న్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కోడ్ల వల్లపని గంటలు పెరిగే ప్రమాదం ఉ ంది,కాంట్రాక్ట్ ఉద్యోగాలు పెరిగి శాశ్వత ఉద్యోగాలు తగ్గే అవకాశం ఉందినీ,ట్రేడ్ యూనియన్ల హక్కులు పరిమితం అవుతున్నాయి,కార్మికులకు లభించే భద్రతా, సంక్షేమ ప్రయోజనాలు తగ్గే పరిస్థితి ఏర్పడుతోంది.ఇవి కార్మిక వర్గాన్ని బలహీనపరిచే చర్యలుగా వారు విమర్శించారు.ఈ నేపథ్యంలో గద్వాల జిల్లా కేంద్రం లోని సీపీఐ జిల్లా కార్యాలయంలో మేడే పోస్టర్‌ను విడుదల చేశారు. అంతకు ముందు నల్లకుంట హమాలీ కార్మికులతో మేడే పోస్టర్ విడుదల చేసినట్లు తెలిపారు. అలాగే వివిధ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ, కార్మికుల ఐక్యతతోనే హక్కులను కాపాడుకోవచ్చని, మేడే స్ఫూర్తిని కొనసాగిస్తూ పెద్ద ఎత్తున కార్యక్రమాల్లో పాల్గొని మేడేను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఖాసిం,ఆటో యూనియన్ కార్యదర్శి శాంతన్న, లారీ హమాలీ యూనియన్ కార్యదర్శి నారాయణ, బైక్ రిక్షా నాయకులు వెంకటేశ్, కృష్ణ, వెంకటేశ్,ఏఐటీయూసీ నాయకులు కార్యకర్తలు బంగారు తిమ్మప్ప, ట్రాన్స్ పోర్ట్ యూనియన్ కార్యదర్శి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.




## మలేరియా నిర్మూలనలో ప్రజలు భాగస్వాములు కావాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే లలితా దేవి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25 ( ప్రభాత ఉదయం)**

ప్రపంచ మలేరియా దినోత్సవం 25 ఏప్రిల్ 2026 థీమ్: "మలేరియాను అంతం చేసే దిశగా కృషి : ఇప్పుడు మనం చేయగలం, ఇప్పుడు మనం తప్పక చేయాలి" రంగారెడ్డి జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం శనివారం గ్రామీణ ఆరోగ్య కేంద్రం నార్సింగి లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సంవత్సరానికి ప్రపంచ మలేరియా దినోత్సవం థీమ్ గా "మలేరియాను అంతం చేసే దిశగా కృషి :ఇప్పుడు మనం చేయగలం ,ఇప్పుడు మనం తప్పక చేయాలి. గా నిర్ణయించబడింది .ఈ థీమ్ కు అనుగుణంగా మలేరియా నిర్మూలల్లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే లలితా దేవి పిలుపునిచ్చారు. అధికారులు మాట్లాడుతూ మలేరియా ఒక దోమల ద్వారా వ్యాపించే వ్యాధి కావడంతో ఇంటి పరీసరాలలో నీరు నిల్వ ఉ ఒడకుండా చూసుకోవాలని ,దోమల పెరుగుదలను అరికట్టాలని ,మస్కిటో నెట్స్ వినియోగించాలని ప్రజలకు సూచించారు .జ్వరం వణుకు వంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పరీక్షలు మరియు చికిత్స సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా కోరారు. మలేరియా నిర్మూల కోసం ప్రతి ఒక్కరూ కలిసి కృషి చేయాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ లలిత దేవి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఈ సందర్భంగా జిల్లా వైద్య , ఆరోగ్యశాఖ అధికారి టీబీ రోగుల కోసం పోషకాహాయం అందించేందుకు టీబీ న్యూట్రిషన్ కిట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ సిహెచ్ రాకేష్ ,డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పూనం ,డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ అక్రమ్ ,సబ్ యూనిట్ ఆఫీసర్ టి నారాయణ ,కె జగన్ మరియు వైద్య సిబ్బంది, నార్సింగి పట్టణ ప్రజలు పాల్గొన్నారు

## ఆలయ భూమి కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

**గోల్లూరు సర్పంచ్ ధార నరసింహ**

**మహేశ్వరం, ఏప్రిల్ 25(ప్రభాత ఉదయం)**



ఆలయ భూమిని కాపాడాలని మహేశ్వరం తాసిల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న గొల్లూరు సర్పంచ్ ధార నరసింహ

మహేశ్వరం మండలం గొల్లూరు గ్రామపంచాయతీ పరిధిలోని భగీరథగూడ లో గల దేవదాయ, గ్రామకంఠం భూమిని కొందరు ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారని పంచాయతీ సర్పంచ్ ధార నరసింహ మండల తాసిల్దార్ కు పంచాయతీ సభ్యులు ప్రజలతో కలిసి ఫిర్యాదు చేశారు. శనివారం కొల్లూరు గ్రామ సర్పంచ్ ధార నరసింహ ఆధ్వర్యంలో సర్వేనెంబర్ 158,159 గల ఆలయ, గ్రామకంఠ భూమిని కొందరు జెసిబి తో చదును చేసి ఆక్రమిస్తున్నారని తాసిల్దార్ కి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. అందుకు తాసిల్దార్ సానుకూలంగా స్పందించి ఆక్రమణదారులపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో ఏం సురేందర్, అమృత, రాజు, తదితరులు ఉన్నారు.

## మలేరియా నివారణ నియంత్రణపై ప్రజల్లో అవగాహన ర్యాలీ

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25 (ప్రభాత ఉదయం):**



జెండా ఊపి ర్యాలీ ని ప్రారంభిస్తున్న అధికారులు

ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జిల్లాలో మలేరియా నివారణ నియంత్రణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నెహ్రూ పార్క్ నుండి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చౌరస్తా వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీని జిల్లా జెడ్పీ సీఈఓ రంగారావు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. కె. మల్లిఖార్జున్ రావు, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డా. కె. మల్లిఖార్జున్ రావు మాట్లాడుతూ మలేరియా వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించడం, పూర్తిస్థాయి చికిత్స తీసుకోవడం, ప్రజల్లో అవగాహన పెంపొందించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. అలాగే మలేరియా రహిత భారతదేశం సాధనలో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.ఈ ర్యాలీలో ప్రోగ్రాం అధికారులు, యూపీహెచ్‌సీ, బీడీకే వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులు, కళాజాత బృందం, ప్రజలు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఎస్పీ ఇంచార్జి గా రాజేంద్రనగర్ అంబేద్కర్ నగర్ కు చెందిన పచ్చ అనిత నియమితులైనారు. ఈ మేరకు శనివారం బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాం శేఖర్ పచ్చ అనిత కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పచ్చ అనిత మాట్లాడుతూ, రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఎస్ పీ ని బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. -బుద్వేల్, ప్రభాత ఉదయం

# కూకట్‌పల్లి ఎమ్మెల్యేపై నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ సవాల్

### 10 సంవత్సరాల హాయంలో కూకట్ పల్లి కి నువ్వు చేసింది శూన్యం

### కూకట్ పల్లి లో 90% అభివృద్ధి అని చెప్పిన నీవు చేసిన చెప్పుకోదగ్గ ఒక్కప్రాజెక్టు కూకట్ పల్లి లో చూపించు...

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పై ధ్వజమెత్తిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 25 (ప్రభాత ఉదయం)**



కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పై కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కూకట్ పల్లి కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రధానంగా ఇటీవల ప్రజా పాలన ప్రగతి నివేదిక విషయంలో రోడ్డుపై ఉన్న ఆక్రమణలను తొలగించడం విమర్శించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కూకట్ పల్లి లోని చిరు వ్యాపారులపై కపట ప్రేమ చూపిస్తున్న నువ్వు మీ హయాంలో చిరు వ్యాపారాలను ఎందుకు పట్టించుకోలేదని, ఐడియల్ లేకు వద్ద ఉన్న 40 మంది చిరు వ్యాపారాలని మీ హాయంలో ఎందుకు లేపేసారని ప్రశ్నించారు. మీ హయాంలో వారికి పది ఎకరాలు ఇప్పించి మార్గం చూపించకపోయినా నువ్వు మాట్లాడే అర్హత లేదని అన్నారు. కూకట్ పల్లి లో ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ చాలా స్ట్రాంగ్ గా ఉందని, దాదాపు నియోజకవర్గ స్థాయిలో 11 నుంచి 120 మందికి పదవులు ఇప్పించామని, టెంపుల్ కమిటీలు వేసుకొని కాంగ్రెస్ పార్టీ ముందుకెళ్తోంది అని తెలిపారు. కూకట్ పల్లి అభివృద్ధికి అన్ని రకాల సహకరిస్తూ, కూకట్ పల్లి డిగ్రీ కాలేజీకి దాదాపు రెండున్నర కోట్ల కలెక్టర్ ఫండు ఇతర ఫండ్ తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నామని ఇంటర్ నుండి పిజి కాలేజ్ వరకు అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. అలాగే మీ హయాంలో శిలాఫలకం వేసిన 100 పడకల ఆసుపత్రి పని జరుగుతుందని త్వరలోనే అది పూర్తి చేస్తామని తెలిపారు. క్రీడల కోసం పార్కులు ఏర్పాటు చేస్తున్నామని మీలాగా కల్లబొల్లి కబుర్లు చెప్పి మేము పక్కకు పోవట్లేదు అని తెలిపారు. మీ హయాంలో ఒక్క గుడికి ఒక్కొక్క ఓనర్ మాజీ కార్పొరేటర్ మూడు గుడులకు ఇంచార్జ్, కూరగాయల మార్కెట్ కోసం ఏర్పాటుచేసిన భవనాల్లో ఎస్పీ నగర్ కావచ్చు, సిక్స్ ఫేస్, నైన్త్ పేస్ లలో ఏర్పాటు చేసిన మార్కెట్లలో మీ అనుచరులతో కబ్జా చేయించింది నిజం కాదా, మీ హయాంలో ఐడిఎల్ ల్యాండ్ అన్యాక్రాంతమైందని హౌసర్ హోమ్స్ లో మీకు ఇల్లు ఎలా వచ్చాయని ఆయన ఎమ్మెల్యే ని ప్రశ్నించారు. పొద్దున లేస్తే సీఎం మీద విమర్శలు చేస్తా నీకు ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి లేదని ఎద్దేవా చేశారు. హైడ్రా అభివృద్ధి చేసిన నల్లచెరువు పై రెండున్నలకల ధోరణి కరెక్ట్ కాదని స్టేజ్ పైన ఒక మాట స్టేజి దిగాక ఒక మాట మాట్లాడటం నీ విజ్ఞతకే వదిలేస్తున్నానని తెలిపారు. మూసాపేట జంక్షన్ లో 170 కోట్లతో ఫ్లైఓవర్ నేర్పిస్తున్నామని అలాగే జేఎన్టీయూ స్కైవాక్ కూడా పని జరుగుతుందని తమ ప్రభుత్వంలో అభివృద్ధి దూసుకుపోతుందని ఆయన తెలిపారు. ఎంతసేపటికి అధికారులను భయపడటం బెదిరించి వారితో పని చేయించుకోవడం కరెక్ట్ కాదని తెలిపారు. 90 శాతం అభివృద్ధి చేస్తే ఎక్కడా ఏమీ కనిపించట్లేదని ఆయన ఎద్దేవా చేశారు. బాలానగర్ ఫ్లైఓవర్ నిర్మాణం లో సైతం ని ప్రేమేయం ఏమీ లేదని అప్పటికి ఎమ్మెల్యే జయప్రకాష్ నారాయణ, సర్వే సత్యనారాయణ కృషి వల్ల వచ్చిందని ఆయన అన్నారు. కెపిహెచ్బి ఫ్లైఓవర్ కట్టినప్పుడు నువ్వు ఏ పార్టీలో ఉన్నావో గుర్తు చేసుకోవాలని తెలిపారు. ఎన్టీఆర్ స్కూల్ పేరుతో పందు వసూలు చేసి ఎక్కడ ముందుకు జగన్ పరిస్థితి నీ హాయంలో జరగలేదా అని ప్రశ్నించారు. ఎంతసేపు ప్రభుత్వం ప్రభుత్వ అధికారుల మీద పడి ఏడవటం తప్పితే నువ్వు చేసేది ఏమీ లేదని అన్నారు. గత హయాంలో కెపిహెచ్బిలో చాపల మార్కెట్ ఏర్పాటు చేస్తే ఆ దుకాణాలు ముదిరాజు సోదరులకు కాకుండా మీ అనుచరులకి ఇప్పించి అద్దెలు వసూలు చేసేది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. రైతు బజార్లో దుకాణాలు ఏఎంసి లో ఎలా చేసిన దుకాణాలు ఎవరి పేరు మీద ఉన్నాయో బయటకు తీస్తామని అని తెలిపారు. కూకట్ పల్లి లో అక్రమ నిర్మాణాలకి ఆధ్యుడివి నీవు కావా ఇప్పుడు నీ ఆత్మ కడుతున్న కెపిహెచ్బి భువనవిజయం బిల్డింగ్ ని కూల్చేదామా అంటూ ఆయనకు సవాల్ విసిరారు. చిరు వ్యాపారులపై కపట ప్రేమ చూపిస్తున్న నువ్వు గతంలో వారికి చేసింది శూన్యం అని కేవలం నీ అనుచరుల మనుగడ కోసమే నువ్వు మాట్లాడుతున్నామని ఆయనపై విరుచుకుపడ్డారు. మా కాంగ్రెస్ కార్యకర్తల జోలికొస్తే ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. మూడు కార్పొరేషన్లతో ప్రజలకు చేరువై వారికి సేవ చేయాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళుతుందని తెలిపారు. అంతెందుకు గోపాల్ నగర్ లో కనీసం పార్కు లేదని నువ్వు 10 సంవత్సరాల్లో పార్క్ ఎందుకు ఇప్పించలేకపోయావని ప్రశ్నించారు. తమ హయాంలో హైడ్రా ద్వారా 3,300 గజాల స్థలంలో పార్క్ ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. మీ ఇంటికి కూతవేటు దూరంలో ఉన్న స్వాన్ లేక్ పక్కన నాలాతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఈ పది సంవత్సరాల్లో ఏమీ ఎందుకు చేయలేకపోయావని బండి రమేష్ ప్రశ్నించారు.



## ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణలో మ్యాపింగ్ పకడ్బందీగా చేపట్టాలి: కలెక్టర్ నారాయణరెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25(ప్రభాత ఉదయం)**

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జబితా సవరణలో మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి అన్నారు. శనివారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ శ్రీ నారాయణ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీవోలు, అన్ని మండలాల తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాల బూత్ స్థాయి అధికారులు 2002 ఓటర్ల జాబితాలో ఎన్నికల మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. బి ఎల్ ఓలు ప్రతి ఇంటికి వెళ్లి 18 సంవత్సరాల వయసు పైబడిన వారి వివరాలు సేకరించాలని, నిబంధనల ప్రకారం మ్యాపింగ్ తో పాటు డూప్లికేట్ ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను గుర్తించి ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పరిశీలించి వివరాలను ధ్రువీకరించి తొలగించాలని/ సవరించాలని తెలిపారు. ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం పై ప్రజలలో అవగాహన కల్పించాలని ఓటర్లను చైతన్యపరచాలని తెలిపారు. జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు కే శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, సిపియు సౌమ్య, సంక్షేమ శాఖ అధికారులు రామేశ్వరి దేవి పద్మావతి, ఆర్డీవోలు, ఎమ్మార్వోలు, మున్సిపల్ కమిషనర్లు, విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్లీ బర్డ్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి...5% రాయితీ పొందండి

### ఆల్విన్ కాలనీ సర్కిల్ 51 డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి

**కూకట్ పల్లి, ఏప్రిల్ 25 (ప్రభాత ఉదయం)**



ప్రభుత్వం అందిస్తున్న ఎర్లీ బర్డ్ పథకం కింద ఆస్తి పన్నుపై 5% ప్రత్యేక రాయితీ లభిస్తున్నదని, ఈ గొప్ప అవకాశాన్ని ప్రజలు తప్పక వినియోగించుకోవాలని ఆల్విన్ కాలనీ సర్కిల్ 51 డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి తెలిపారు. ఈ రాయితీ కింద కింది డివిజన్ల పన్ను చెల్లింపుదారులు లాభపడవచ్చు: హైదర్ నగర్, భాగ్యనగర్, శంషిగూడ, ఆల్విన్ కాలనీ, వివేకానంద నగర్, వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలో ఎర్లీ బర్డ్ పథకం లక్ష్యం రూ. 30 కోట్లు కాగా, ఇప్పటికే రూ. 15 కోట్లు వసూలు కావడం విశేషం. ప్రజల సహకారం వల్ల మంచి స్పందన లభిస్తున్నదని అధికారులు తెలిపారు. ఈ ప్రత్యేక రాయితీ పొందడానికి ఈ నెల 30వ తేదీ చివరి గడువు మాత్రమే కాబట్టి, పన్ను చెల్లింపుదారులు ఆలస్యం చేయకుండా వెంటనే తమ ఆస్తి పన్నులు చెల్లించి 5% రాయితీ ప్రయోజనం పొందండి. "ప్రతి పౌరుడు తన బాధ్యతగా పన్ను చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పడాలి" అని డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి పిలుపునిచ్చారు.

## గంటల వ్యవధిలోనే తల్లిదండ్రుల చెంతకు తప్పిపోయిన బాలుడు

### ఆనందభాష్పాలతో పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన బాలుడి తల్లిదండ్రులు

**కూకట్ పల్లి, ఏప్రిల్ 25 (ప్రభాత ఉదయం)**



ఆడుకుంటూ వెళ్ళి దారి తప్పిన ఓ రెండేళ్ల చిన్నారిని, పోలీసులు అత్యంత వేగంగా స్పందించి తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. మానవత్వంతో స్పందించిన స్థానికులు, సాంకేతికతను జోడించిన పోలీస్ కానిస్టేబుల్ ఖదీర్, హెచ్ జి రత్నంల కృషితో ఒక కుటుంబంలో మళ్ళీ చిరునవ్వులు పూశాయి. బాలానగర్ సీఐ నర్సింహా రాజు తెలిపిన వివరాల ప్రకారం.. గురుమూర్తి నగర్‌కు చెందిన చామంతి మహేందర్ కుమారుడు హేమేష్ (2 ఏళ్లు), శనివారం స్థానిక స్నేహితులతో ఆడుకుంటూ ఇంటి నుండి బయటకు వచ్చాడు. దారి తెలియక ఆదర్శనగర్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకున్న బాలుడు, అడ్రస్ తెలియక దిక్కుతోచని స్థితిలో అటూ ఇటూ తిరుగుతూ కనిపించాడు. బాలుడిని గమనించిన స్థానికులు వెంటనే 'డయల్ 100' ద్వారా పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన బాలానగర్ సిఐ నర్సింహా రాజు సిబ్బంది, బాలుడి ఫోటోను స్థానిక వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేసి గాలింపు చేపట్టారు. వాట్సాప్ సందేశాన్ని చూసిన గురుమూర్తి నగర్ వాసులు, బాలుడి తండ్రి మహేందర్‌కు సమాచారం అందించారు. వెంటనే పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న తండ్రికి, అన్ని వివరాలు ఆరా తీసిన అనంతరం సిఐ నర్సింహా రాజు బాలుడిని అప్పగించారు. కుమారుడిని సురక్షితంగా చూసుకున్న తల్లిదండ్రులు ఆనంద బాష్పాలతో పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. బాలానగర్ పోలీసుల సాంకేతిక పరిజ్ఞానం, వేగవంతమైన చర్యలపై స్థానిక సంక్షేమ సంఘ సభ్యుల ప్రశంసలతో వెలువెత్తాయి.

## కూకట్‌పల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి ఉదార విరాళాలు

### చెక్కుల రూపంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కు అందజేసిన భక్తులు

**కూకట్ పల్లి, ఏప్రిల్ 25 (ప్రభాత ఉదయం)**



కూకట్‌పల్లి నియోజకవర్గం ప్రాంతంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధి కోసం భక్తులు పెద్దఎత్తున విరాళాలు అందజేశారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయంలో ఈ విరాళాల చెక్కులు సమర్పించారు. ఈ సందర్భంగా వివిధ కుటుంబాలు తమ భక్తిని చాటుతూ క్రింది విధంగా విరాళాలు అందజేశారు. విజ్ఞానపురి కాలనీకి చెందిన పి. రాజేష్ కుమార్ రెడ్డి, పి. వినీత దంపతులు రూ. 5,01,116 (ఐదు లక్షల ఒక వెయ్యి నూట పదహారు), కూకట్‌పల్లి వాసులు కంచనపల్లి నాగరాజు, పల్లవి దంపతులు రూ. 1,16,000 (లక్ష పదహారు వేలు) ఎస్. పవన్ కుమార్, శాలిని దంపతులు రూ. 1,01,116 (లక్ష ఒక వెయ్యి నూట పదహారు) చౌదరి సూర్యారావు, సులోచన దంపతులు రూ. 50,116 (యాభై వేల నూట పదహారు) ఎన్. శ్రీనివాసరావు (చిన్న తులసి) కి కూడా విరాళం అందజేశారు. ఈ విరాళాలను దేవస్థానం అభివృద్ధి, సదుపాయాల విస్తరణ, భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు వినియోగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, భక్తుల సహకారం దేవాలయ అభివృద్ధికి ఎంతో అవసరమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మంది ముందుకు రావడానికి ప్రేరణ కలిగిస్తాయని పేర్కొన్నారు.



వ్యవసాయ విశ్వవిద్యాలయంను సందర్శించిన శిక్షణలో ఉన్న డిప్యూటీ కలెక్టర్లు

## వ్యవసాయ వర్శిటీని సందర్శించిన శిక్షణలో ఉన్న డిప్యూటీ కలెక్టర్లు

**బుద్వేల్, ఏప్రిల్ 25 (ప్రభాత ఉదయం)**

శిక్షణలో ఉన్న డిప్యూటీ కలెక్టర్లు శనివారం రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. వారికి వర్శిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ లో వ్యవసాయ విశ్వవిద్యాలయంలో చేపడుతున్న విద్యా, పరిశోధన, విస్తరణ కార్యక్రమాల గురించి వివరించారు. వ్యవసాయంలో తీసుకోవల్సిన జాగ్రత్తలు, చేపట్టవలసిన పరిశోధనలను వివరించారు.



## జనగణన అనేది దేశ భవిష్యత్తు ప్రణాళికలు

### డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి

### జన గణన కు ప్రజలు సంపూర్ణ సమాచారం ఇవ్వాలి

### భారత జనగణన (సెన్సస్) 2026 ప్రారంభం

### స్వయం గణన ప్రక్రియపై అవగాహన

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 25 (ప్రభాత ఉదయం)**

జన గణనకు ప్రజలు సంపూర్ణ సమాచారం అందించి దేశ అభివృద్ధికి భాగస్వాములు కావాలని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి సురేందర్ రెడ్డి, కోరారు. శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బండ్లగూడలో భారత జనగణన (సెన్సస్) 2026 -- 'స్వయం గణన' (ావశ్రీట-జుఅబఎవతీఫ్అశీఅ) ప్రక్రియపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భారత ప్రభుత్వ హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జనగణన-2026 ప్రక్రియలో భాగంగా, పౌరులందరికీ తమ వివరాలను తామే నమోదు చేసుకునే 'స్వయం గణన' (ావశ్రీట-జుఅబఎవతీఫ్అశీఅ) అవకాశాన్ని కల్పిస్తుందన్నారు. డిజిటల్ ఇండియాలో భాగంగా ప్రవేశపెట్టిన ఈ విధానం ద్వారా, ప్రజలు తమ ఇంటి వద్ద నుండే సులభంగా, సురక్షితంగా వివరాలను నమోదు చేయవచ్చున్నారు. అధికారిక వెబ్‌సైట్: వివరాల నమోదు కోసం ఒవ.ఎవఅంబం.స్త్రశీజ.ఱఅ పోర్టల్‌ను సందర్శించగలరని ఆయన ప్రజలకు సూచించారు. మీ మొబైల్ నంబర్ ద్వారా లాగిన్ అయ్యి, అడిగిన వివరాలను పూర్తి చేసి సబ్మిట్ చేయాలి. గణన సిబ్బంది మీ ఇంటికి వచ్చినప్పుడు, మీరు ఇప్పటికే ఆన్‌లైన్‌లో పొందిన 'రిఫరెన్స్ నంబర్'ను వారికి చూపిస్తే సరిపోతుందన్నారు. దీనివల్ల మీ సమయం ఆదా అవుతుందన్నారు. జనగణన అనేది దేశ భవిష్యత్తు ప్రణాళికలు , అభివృద్ధి పథకాల రూపకల్పనకు అత్యంత కీలకం. కావున, పౌరులందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, పైన పేర్కొన్న వెబ్‌సైట్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకుని, ఈ జాతీయ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరుతున్నాము. మీ వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయన్నారు.




పోస్ట్ కార్డ్స్ కార్యక్రమం లో పాల్గొన్న నాయకులు

## కరెన్సీపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని దేశ ప్రధానికి లక్ష పోస్ట్ కార్డులు

### డా జేరిపోతుల పరశురామ్ కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25 (ప్రభాత ఉదయం):**

ఆర్బిఐ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోను కరెన్సీ నోట్లపై ముద్రించాలని దేశ ప్రధానికి లక్ష పోస్ట్ కార్డులు పోస్ట్ చేసే కార్యక్రమం జనగామ మండలం ఎల్లంల గ్రామపంచాయతీ ఆవరణలో కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు డా జేరిపోతుల పరుశురామ్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డ్ క్యాంపెయిన్ శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్లంల గ్రామ సర్పంచ్ దేవునూరి సతీష్, మాజీ సర్పంచ్ ఎర్ర సుజాత, పాక్స్ మాజీ చైర్మన్ నిమ్మతి మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మూల రవి లు పాల్గొని దేశ ప్రధానికి పోస్ట్ కార్డులు రాసారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దేవుని సతీష్ మాట్లాడుతూ ఈ న్యాయమైన డిమాండ్ కు మా సంపూర్ణ మద్దతు ఉంటుందని గ్రామపంచాయతీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి నాయకులు మచ్చ కుమార్, ఆడెపు రమేష్, దామెర లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్‌గా సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

**బుద్వేల్, ఏప్రిల్ 25 (ప్రభాత ఉదయం)**



రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ గా సోలిపేట శ్రీనివాస్ రెడ్డి నియమితులైనారు. ఈ మేరకు ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఉత్తర్వుల లో పేర్కొన్నారు. ప్రస్తుతం అయన చార్మినార్ జోనల్ కమిషనర్ గా కొనసాగుతున్నారు. రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ గా పనిచేసిన మంద మకరందు ఉట్నూర్ ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ గా బదిలీ కావడంతో ఆయన స్థానంలో సోలిపేట శ్రీనివాస్ రెడ్డిని నియమించారు.

**ఈ ప్రాంతంపై గట్టి పట్టు ఉన్న అధికారి సోలిపేట శ్రీనివాస్ రెడ్డి :**

సోలిపేట శ్రీనివాస్ రెడ్డి కి రాజేంద్రనగర్ జోనల్ పరిధిలో గట్టి పట్టు ఉందని చెప్పవచ్చు. ఆయన రాజేంద్రనగర్ మున్సిపాలిటీకి కమిషనర్ గా గతంలో పనిచేశారు. ఆ తరువాత గ్రేటర్ దక్షిణ మండలం జోనల్ కమిషనర్ గా సైతం పని చేశారు. ఈ ప్రాంతం గురించి ఆయనకు అణువణువు తెలుసు. ఈ ప్రాంత ప్రజలతో కూడా ఆయనకు అనుబంధం ఎక్కువగానే ఉందని చెప్పవచ్చు.

## షార్ట్ సర్క్యూట్‌తో సెల్ టవర్‌కు మంటలు

### హోటల్‌కు తప్పిన పెను ప్రమాదం

**బుద్వేల్, ఏప్రిల్ 25 (ప్రభాత ఉదయం)**

షార్ట్ సర్క్యూట్ కారణంగా మైలార్దేవుపల్లి చౌరస్తాలో ఉన్న మెహిఫిల్ హోటల్ పైన ఉన్న సెల్ టవర్ కు మంటలు రేగాయి. ఆ మంటలు మెహిఫిల్ హోటల్ కిచెన్ చిమ్నీ కి అంటుకోవడంతో దట్టమైన పొగలతో కూడిన మంటలు వచ్చాయి. అప్రమత్తమైన హోటల్ సిబ్బంది వెంటనే మంటలను ఆర్పివేశారు. ఫైరింజన్ కు సమాచారం అందించారు. ఫైరింజన్ వచ్చే వరకు మెహిఫిల్ హోటల్ సిబ్బంది మంటలను ఆర్పివేయడంతో హోటల్ కు ఎలాంటి నష్టం కలుగలేదు. మంటలు హోటల్ క్రింది బాగంకు వ్యాపించి ఉంటే పెను ప్రమాదమే జరిగి ఉండేది.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608